# మానవ అక్రమ రవాణ ను నిర్మూలించాలి:గో ఇండియా డైరెక్టర్ మేరీ

**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 8:**మండలంలోని జూలూరు గ్రామ పంచాయతీ భవనంలో సోమవారం గో ఇండియా ఆధ్వర్యంలో గ్రాస్ రూట్ స్టేట్ హెూల్డర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై ఏర్పాటు చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ
గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలన పూర్తిస్థాయిలో నిర్మించేందుకు ఈ గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ముఖ్యంగా మానవ రవాణా ద్వారా అవయవాల దోపిడి జరుగుతుందని నిర్మూలించేందుకుకు గో ఇండియా, మై ఛాయిస్ ఫౌండేషన్ ద్వారా సేఫ్ విలేజ్ కార్యక్రమాల ద్వారా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నమని ఆమె తెలిపారు. మానవ అక్రమ రవాణా చేస్తున్నారని అనుమానం కలిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1800ఎబి419బి8588 నంబర్లకు కాల్ చేసి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ,నవీన్, అపర్ణ, రాణి ,భవాని, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



**రామగిరి, సెప్టెంబర్ 08 (నవభూమి న్యూస్):** ఆర్జి త్రీ పరిధిలోని ఓసిపి వన్ లో ఫిట్టర్ గా పనిచేస్తున్న కే ఎల్ ఎన్ వి ప్రసాద్ మనుమడు చిరంజీవి అద్విత్ పుట్టినరోజును పురస్కరించుకొని నిరుపేదలకు సహాయం చేయాలన్న సదుద్దేశంతో సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో లద్నాపూర్ లోని నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను సోమవారం సాయంత్రం అందజేయడం జరిగింది.అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా కష్టకాలంలో ఉన్నవారికి ఆర్థిక భారం తగ్గుతుంది. ఇలాంటి పంపిణీ సామాజిక బాధ్యతను తెలియజేస్తుంది, సమాజంలో సహకార భావన పెంచుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డి, వేరగోని సంతోష్,రాజశేఖర్ రెడ్డి, గంది శ్రీను, మండ సురేష్, శ్రీకాంత్ రావు, సంజీవ్ పాల్గొన్నారు

## ఫిజియోథెరపీ అనేది ఔషధం లేకుండా ఆరోగ్యానికి దారి చూపే మార్గం- లయన్ డాక్టర్ శరణ్య యాదవ్



**రామగిరి, సెప్టెంబర్ 08 (నవ భూమి న్యూస్):** ప్రపంచ ఫిజియో థెరపీ దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రకృతి వైద్య నిపుణురాలు, లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ అవగాహన కల్పిస్తూ , మెళుకువలను వివరించడం జరిగింది. చిన్నపిల్లకు ఉచితంగా ఫిజియోథెరపీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ శరణ్య యాదవ్ ఫిజియోథెరపీ అంటే కేవలం వ్యాయామం కాదు. ఇది మన శరీరానికి కదలికను, ఆరోగ్యాన్ని తిరిగి ఇస్తుంది. క్రీడాకారులు గాయాలనుంచి కోలుకోవడానికి, పెద్దవారు మళ్లీ నడవడానికి, సాధారణ వ్యక్తులు నొప్పులు తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరికీ ఫిజియోథెరపీ ఉపయోగపడుతుంది.ఇప్పటి కాలంలో కూర్చునే జీవనశైలి, ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. వీటిని నివారించడానికి ఫిజియోథెరపీ మనకు సహాయం చేస్తుంది. మనమందరం ఫిజియోథెరపీ ప్రాముఖ్యతను తెలుసుకొని ఆరోగ్యంగా, చురుకుగా ఉండాలనీ కోరారు.

## జర్నలిస్ట్ దిర్శనం శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ జర్నలిస్ట్ దిర్శనం శంకర్ జన్మదినం సందర్భంగా సీనియర్ పాత్రికేయులు సోమవారం కొత్తూరు మండల కేంద్రంలో ఆయనను శాలువా తో సన్మానించి స్వీట్ లు తినిపించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ భగవంతుడి దయతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషా, రాఘవేందర్ గౌడ్, నరేష్, నరసింహ రెడ్డి, కరుణప్ప, బాలు, యాదయ్య, ఆంజనేయులు, మహేష్, జగన్, బాలుతో పాటు పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## దామరచర్ల బాలురుల గురుకులంలో పరిస్థితి అధ్వాన్నం

● హెచ్ఆర్పిడబ్లు ఆర్గనైజేషన్ బాధ్యులు



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 8:-** దామరచర్లలోని గురుకుల భాలురుల పాఠశాల ఒక పేరెంట్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కొన్ని చిన్న చిన్న లోపాలు అక్కడ కనిపించినవి, ముఖ్యంగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్లాస్టిక్ ట్యాంక్ అడుగున నాచు పాకుడు జమాయి ఉందని వాస్తవాలను చెకింగ్ కి దృష్టి సారించాలాన్నారు. వాటర్ తాగడం వలన పిల్లల ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉన్నందున వైరల్ ఫీవర్, టైఫాయిడ్, మలేరియా, డబల్ టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వచ్చి పిల్లలు చాలామంది హాస్పటల్ల పాలు అవుతున్నారని ఒక పేరెంటు ఫిర్యాదు చేయడంతో పేరెంట్స్ తో సహా వెళ్ల ప్రిన్సిపాల్ ని అడిగితే అంతా బాగానే ఉంది చెకింగ్ కి వచ్చి రాసుకొని వెళ్ళినారని చెప్తున్నారు. ప్లే గ్రౌండ్ లో మొత్తం నీరు నిలిచి దోమలు చేరి చాలా భయంకరంగా తయారయిందని సందర్శించి పరిశీలించాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ వెరీ నైస్ ఆర్గనైజేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ మహమ్మద్ నాజర్ అలీమిర్జ స్టూడెంట్ వింగ్ జిల్లా ప్రెసిడెంట్ షేక్ నజీర్ పేరెంట్ మాలోతు హనుమ ప్రిన్సిపాల్ టీచర్లు పాల్గొన్నారు.

### చెట్ల ముకుందాపురంలో గ్రామపంచాయతీని సందర్శించిన ఎంపీడీవో



**పెన్‌పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 8( నవభూమి):** మండల పరిధిలోని చెట్ల ముకుందపురం గ్రామపంచా యతీని సోమవారం ఎంపీడీవో జానయ్య సం దర్శించారు ఈ సందర్భంగా జానయ్య మాట్లాడారు పశువుల కొట్టం, మొక్కలు నాటడం గ్రామపంచాయతీ రికార్డ్స్ పరిశీలన చేయుట జరిగినది. తదనంతరం నవతెలంగాణ విలేఖరి కట్టెల విజయకుమార్ మాతృమూర్తి కట్టెల కామేశ్వరమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా ఆమె మరణించిన విషయం తెలిసిందే విజయ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జె జానకి రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ మామిడి విజయకుమారి పాల్గొనడం జరిగింది

# సింగరేణి సేవాసమితి ద్వారా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయండి

■ ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు



**రామగిరి, సెప్టెంబర్ 08 (నవభూమి న్యూస్):** రామగుండం-3 %డ% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో సింగరేణి సేవా సమితి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి- సుధాకరరావు అన్నారు. సోమవారం సెంటినరీ కాలనీలోని సేవా భవనం నందు సేవా సభ్యులతో జరిగిన సమీక్ష సమావేశానికి రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి- సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం సెంటినరీ కాలనీ, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ ఇప్పించడం జరిగినదని, వారికి సెప్టెంబరు 12వ తేదీన (శుక్రవారం) స్థానిక కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్ వారు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గత సంవత్సరం వివిధ కోర్సులలో శిక్షణ పొందిన అభ్యర్థులు అందరూ హాజరుకావాలని, అలాగే ఈ సంవత్సరం కూడా సింగరేణి సేవా సమితి ద్వారా ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంతాల నిరుద్యోగ మహిళలకు వివిధ రకాల ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాజరైన సేవా సభ్యులు సేవా కార్యదర్శిగా ఆర్.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి గా బి.అరుణ లను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, మాజీ సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి లతోపాటు ఇతర సేవా సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.
-అధికార ప్రతినిధి,--ఆర్జీ-3, ఏ.పి.ఏ.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

■ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్



**సిరిసిల్ల సెప్టెంబర్ 8 నవభూమి బ్యూరో -** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్.,తెలిపారు. నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ప్రజా వాణి అర్జీలు స్వీకరించి, పరిష్కారానికి ఆదేశించిన జిల్లా కలెక్టర్

■ దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
■ 154 దరఖాస్తుల రాక



**సిరిసిల్ల సెప్టెంబర్ 8 నవభూమి బ్యూరో -** ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 49, డీఆర్డీఓకు 32, గృహ నిర్మాణ శాఖకు 14, జిల్లా విద్యాధికారి కార్యాలయం 13, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 11, ఉపాధి కల్పన శాఖకు 7, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు, ఎస్డీసీ, డీసీఎస్ఓ కు మూడు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్పీ ఆఫీస్, ఈఓ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎస్సీ కార్పొరేషన్, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఏడీ మైన్స్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, జిల్లా వైద్యాధికారి, నీటి పారుదల శాఖ అధికారి, ఈఈ పీఆర్, డీఐఈఓ, ఎల్డీఎం, మార్కెటింగ్ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులపల్లి కెజిబివిపై తక్షణమే ఎస్ఓపై చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్కు ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 8:-** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అస్తవ్యస్థ పరిస్థితి పై ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా. త్రిపాఠీకి ఫిర్యాదు చేశారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న మాడ్గులపల్లి కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు ఉదయం 8 గంటలకు పెట్టాల్సిన టిఫిను 10 45 నిమిషాలకు పెట్టడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో జిల్లా కలెక్టర్ ఇప్పటికీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ డ్రైవ్ చేస్తూ ఎప్పటికప్పుడు సందర్శిస్తున్న ఎస్ఓల తీరు ఏమాత్రం మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మాడ్గులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు ప్రభుత్వ అందించే మెనూ ప్రకారం భోజనం అందించకుండా 9వ, పదో తరగతి విద్యార్థులతో చపాతీలు చేయించడం జరుగుతుందని ప్రభుత్వం నుంచి అందించే మెనూ ఏ మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఓ రెగ్యులర్గా పాఠశాలలకు రాకపోవడం వచ్చి సంతకం పెట్టి డీఈఓ ఆఫీస్ లో మీటింగ్ ఉందని చెప్పి వెళు న్నట్టు పరిస్థితి. శ్రీనివాస్ నగర్ లో ఉన్న మాడ్గుగులపల్లి కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఓ విద్యార్థీనీలకు నాణ్యమైన భోజనం అందించకుండా విద్యార్థుల పెట్టాల్సిన మటన్, చికెన్, గుడ్లు, పండ్లు , స్నాక్స్ టెండర్ల వాళ్లు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి టెండర్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు చేరవలసిన అన్ని వస్తువులను సకాలంలో చేరే విధంగా చూడాలని, విద్యార్థులకు సమయానికి టిఫిన్ పెట్టని వర్కర్లపై కనీసం పర్యవేక్షించని ఎస్ఓపై తక్షణం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.
రెండు రోజుల కిందట విద్యాలయంలో ఇద్దరు వర్కర్ల మధ్య తీవ్ర తగాద జరిగి విద్యార్థుల ముందే ఇష్టానుసారం బూతులు మాట్లాడుకుంటున్నా అక్కడే ఉన్న ఎస్ఓ ఏమాత్రం పట్టించుకోకుండా నాకేమీ తెలియదన్నట్టు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమంపటి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కె సైదానాయక్, కిరణ్, సభ్యులు వీరన్న రమేష్ పాల్గొన్నారు



# పేలిన సిలిండర్..ఇల్లు పూర్తిగా దగ్ధం...రూ.6 లక్షల ఆస్తి నష్టం

రూ 50 వేలు సహాయం చేసిన మాజీ సర్పంచ్ వెంకటరమణ చౌదరి



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 8:-** మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ గ్రామంలో సోమవారం కొప్పిశెట్టి సత్తిబాబు ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ పెద్ద శబ్దంతో పేలిపోయి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సిలిండర్ పేలి వస్తువులు, బంగారం, వెండి, దుస్తులు, బియ్యం తదితర వస్తువులు, గడ్డివాము పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. సుమారు 6 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించిందని బాధితుడు సత్తిబాబు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే మిర్యాలగూడ అగ్నిమాపకకేంద్రానికి సమాచారమివగా వెంటనే ఫైర్ ఆఫీసర్ యాదగిరి సిబ్బందితో చేరుకుని మంటలను ఆర్పారు. ,రోజువారి కూలీ చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సత్తిబాబు మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఇల్లు పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలాన్ని శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బి.వెంకటరమణ చౌదరి బాబి సందర్శించారు. సత్తిబాబుకు ఉండడానికి నీడ తింటానికి తిండి లేదు అన్న విషయం తెలుసుకొని స్వయంగా రూ.50 వేల సహాయాన్ని అందించి ఆదుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తిబాబు పేద కుటుంబానికి చెందిన వాడని రోజువారి కూలి చేసుకొని జీవనం సాగిస్తున్నాడని, ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది, సుమారు 6 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అధికారులు సత్తిబాబుకు ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలన్నారు.

## మిర్యాలగూడ డివిజన్‌లో 83మంది జిపిఓల నియామకం



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 8:-** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాల్లో 83 మంది గ్రామ పాలన అధికారుల(జీపీఓ ల)ను ప్రభుత్వం కేటాయించిందని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తెలిపారు. గతంలో రెవిన్యూ శాఖలో విఆర్ఓ, విఆర్ఎలుగా పని చేసిన వారిని ప్రభుత్వం అర్హతలను బట్టి నియమించిందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలంలో 15 క్లస్టర్లు ఉండగా 16మందిని, అడవిదేవులపల్లిలో నాలుగు క్లస్టర్లకు నలుగురిని, అనుములలో 7క్లస్టర్లకు ఏడుగురిని, దామరచర్లలో 8 క్లస్టర్లకు 8మంది, మాడ్గులపల్లిలో 9 క్లస్టర్లకు 9మంది, నిడమానూరులో 8 క్లస్టర్లకు 8 మంది, పెద్దవూరలో 8 క్లస్టర్లకు 8మంది, తిరుమలగిరి సాగర్ లో 8క్లస్టర్లకు 8మంది, త్రిపురారం 9 క్లస్టర్లకు 9మంది, వేములపల్లిలో 6 క్లస్టర్లకు 6మందిని ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు. నీతి నిజాయితీగా సమర్ధవంతంగా సేవలు అందించాలని రెవిన్యూ శాఖ పట్ల ప్రజలకు గౌరవం కలిగేలా చేయాలని ఆయన కోరారు.

## మిర్యాలగూడలో మరో సైబర్ మోసం నుండి బయట పడ్డ రిటైర్డ్ ఉద్యోగి

3 రోజులు భయాందోళనలో బాధితుడు
బాధితుడు ఎస్పీని ఆశ్రయించడంతో సుఖాంతం


**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 8:-**మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగికి 5 రోజుల క్రితం వాట్సాప్ కాల్ చేసి మీపై పోక్సో కింద కేసు నమోదయిందని, అంతర్జాతీయ క్రిమినల్స్ తో సంబంధం ఉందని నమ్మించి బెదిరించాడు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లవద్దని, ఈ విషయం ఎవరికి చెప్పవద్దని 3 రోజుల పాటు ఇంట్లోనే ఉంచి వాట్సాప్ వీడియో కాల్లో ఆధారాలు చూపించి నమ్మబలికాడు. కేసు నమోదైన కాపీని చూపించడంతోపాటు బెంగుళూరు నగరం గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫేక్ ఉన్నతాధికారి ద్వారా వీడియో కాల్ ద్వారా మాట్లాడించారు. అదంతా చూసిన బాధితుడు కేసుతో సంబంధం లేకపోయిన తాను కేసులో ఇరుక్కున్నానని ఆలోచనకు వెళ్లాడు. చివరికి సుప్రీంకోర్టులో కేసు నడుస్తుందని దాని ఆర్డర్ చూపించి ఆ కోర్టు ద్వారానే బెయిల్ ఇప్పించానని, దీనికి గాను రూ.30,70,719లు చెల్లించాలని అది కూడ ఆర్టీజీఎస్ చేయాలని సూచించాడు. అంత డబ్బులు లేవని ఏ తప్పు చేయలేదని ప్రాధేయపడినా వదలలేదు. చివరికి రూ.20 లక్షలు చెల్లించి మిగతావి నేను చెల్లిస్తానని నమ్మబలికి 3 రోజులు ఇంట్లోనే ఉంచి మానసికంగా వేదించాడు. మూడు రోజుల పాటు ఇంట్లోనే ఉండి సైబర్ మోసగాడి వలలో పడి చివరికి డబ్బులు చెల్లించే ప్రయత్నం చేయగా బాధితుడు ఓ మాజీ ఎమ్మెల్యేను ఆశ్రయించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే సహకారంతో జిల్లా ఎస్పీని ఆశ్రయించడంతో సైబర్ నేరమని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం డీఎస్పీ కె. రాజ్ శేఖర్ రాజు దృష్టికి తీసుకో వెళ్లగా వాస్తవమేనన్నారు.

## బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు'

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 హైదరాబాద్ మంగళవారం 09 । సెప్టెంబర్ । 2025

# కాంగ్రెస్ నేత లైంగికంగా వేధిస్తున్నాడు



**నల్లబెల్లి-నవభూమి:** అధికార పార్టీ నాయకుడు లైంగికంగా వేధిస్తున్నాడంటూ ప్రభుత్వ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం చేసింది. అతడితో పాటు తన పై అధికారి అయిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని.. ఆఫీసులోనే పురుగుల మందు తాగింది. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన సోమవారం ఈ దారుణానికి పాల్పడింది. గమనించిన సిబ్బంది వెంటనే ఆమెను తహసీల్దార్ కారులో నర్సంపేటలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సూసైడ్ నోట్ రాసిన బాధితురాలు.. సోషల్ మీడియాలో దాన్ని పోస్ట్ చేసింది. బిల్‌నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మాలోతు చరణ్‌సింగ్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఆమె ఆరోపించింది. అలాగే తన పనితీరు సరిగా లేదని, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడని వెల్లడించింది. దీనిపై తహసీల్దార్ ముప్పు కృష్ణను సోమవారం కార్యాలయంలో సంప్రదించగా.. చరణ్‌సింగ్‌తో మాట్లాడుకోవాలని సలహా ఇచ్చారని తెలిపింది. దీంతో దిక్కుతోచని స్థితిలో కార్యాలయంలోనే పురుగుల మందు తాగానని పేర్కొంది. దీనిపై విచారణ జరిపి చరణ్‌సింగ్, తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని విన్నవించింది.



## మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ ర్యాలీ నిర్వహించిన ఉపాధ్యాయులు విద్యార్థులు !!





**వీపనగండ్ల సెప్టెంబర్ 9 నవభూమి –** వీపనగండ్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల బాలల ఉన్నంత పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ సందర్భంగా విద్యార్థులు పాఠశాల నుండి ప్రధాన కూడలి వరకు కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు భాను ప్రకాష్ మాట్లాడుతూ,,, గ్రామంలో ఉన్నటువంటి యువతి యువకులు చదువుకు దూరం కాకుండా తల్లిదండ్రు విద్యార్థులను పాఠశాలకు పంపించి ఉన్నతమైన చదువులు చదివి గొప్ప వ్యక్తులు కావాలని జీవన నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలనే విధంగా విద్యార్థులు తయారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద్ రెడ్డి, శ్రీనివాసులు, మహేష్, శ్రీనివాసులు, సిఆర్పి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా చందుపట్ల తిరుపతి రెడ్డి,ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష



**రామగిరి, సెప్టెంబర్ 08 (నవభూమి న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రం లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు-2025 లలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్-పోర్ట్ హై స్కూల్ మరియు సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా విద్యాధికారి మాధవి శాలువాతో సత్కరించి, మెమెంటో అందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా చందుపట్ల తిరుపతి రెడ్డి ఎన్నిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ కార్మికులకు ఉపాది పనులు కల్పించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం

**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 8:–** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కార్మికులకు పనులు కల్పించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిరసనలు మెమోరాండాలు సమర్పించడంలో భాగంగా మిర్యాలగూడ తహసీల్దార్ సురేష్ కుమార్ కు వినతిపత్రం సోమవారం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసే ప్రయత్నం కొనసాగిస్తుందన్నారు. గతంలో గ్రామాలలో పనులు లేక అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసిన సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ కార్మికులకు పని కల్పించాలని ఈ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలికి రోజుకు 500 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యవసాయ కార్మికుడికి పెన్షన్ ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు ను భేషరతుగా వ్యవసాయ కార్మికులకు ఇవ్వాలని తహసీల్దార్ సురేష్ కుమార్ కు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో పి.రామలింగం పి ఉదయ్ కుమార్, బిల్లా కనకయ్య, ఎండి.సయీద్, వి ఎంకన్న, డి.లింగనాయక్, డి దుర్గమ్మ, వై.పద్మ, డి.శాంతి, ఎస్కే షమీమ్, జగన్, డి.బుజ్జి పాల్గొన్నారు.



# గిరిజన హక్కులను కాజేయాలని చూస్తే సహించేది లేదు

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గిరిజన యువ నేత రమేష్ నాయక్ హెచ్చరిక
- ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగిస్తే ఇక తిరుగుబాటు తప్పదని స్పష్టం ..!



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** గిరిజన ప్రజల హక్కులను కాలరాసే విధంగా కొంతమంది కుట్ర పనుతున్నారని, ఎస్టీ జాబితా నుంచి బంజారా, లంబాడీ, సుగాలి గిరిజనులను తొలగించాలన్న కుట్రను ఏమాత్రం సహించేది లేదని బాలానగర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గిరిజన యువ నేత రమేష్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. 1976లో అధికారికంగా ఎస్టీ జాబితాలో చేర్చబడిన లంబాడీలను, ఇప్పుడు రాజకీయ లాభాల కోసం వెనక్కి నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా గిరిజన హక్కులను కాజేయాలని చూస్తే ఇక మేము నిశ్చలంగా కూర్చోమని, లంబాడీలు, గిరిజనులు, బంజారాలు ఒకే గొంతుతో ఐక్యమత్యంగా ఉద్యమిస్తామన్నారు. ఈ అన్యాయం జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రగులుతాయని, రాస్తారకాలు, బందులు, నిరసనలు తప్పవని హెచ్చరించారు. గిరిజన సమాజం మొత్తం ఈ అంశంపై అప్రమత్తంగా ఉండాలని, ఎస్టీ జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలను మూకుమ్మడిగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన జాతిని అప్రమత్తం చేస్తున్నట్లు రమేష్ నాయక్ తెలిపారు.

# ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి స్పందన


- 110 మంది హాజరు, ఆపరేషన్ కు 38 మంది ఎంపిక
- ఉచితంగా ఆపరేషన్, మందులు, అద్దాలు, భోజనం ఉచితం
- శిబిరానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు
- లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్



**సిరిసిల్ల సెప్టెంబర్ 8 నవభూమి బ్యూరో –** రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి స్పందన వచ్చింది. వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకు శిబిరం నిర్వహించారు. డాక్టర్లు చింతల ప్రభాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ బృందం ఆధ్వర్యంలో 110 మందికి రక్త, కంటి పరీక్షలు చేయగా, 38 మంది ఆపరేషన్‌కు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకువస్తామని తెలిపారు. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇస్తారని, బోజన సౌకర్యం కూడా ఉంటుందని వివరించారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు కృత్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో లయన్ బచ్చు వంశీకృష్ణ, లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీజీహెచ్ఎం పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

- టిపిటిఎఫ్ మహబూబాబాద్








**మహబూబాబాద్ టౌన్ సెప్టెంబర్ 8, నవభూమి ప్రతినిధి:** గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన టిపిటిఎఫ్ సీనియర్ ఉపాధ్యాయులకు టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఇటీవల ప్రభుత్వం విద్యాశాఖలో నిర్వహించిన పదోన్నతుల ప్రక్రియలో భాగంగా జిల్లాలోని టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు కె. గిరిజ జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లికి, ఎస్. రఘువేందర్ జెడ్పీహెచ్ఎస్ రాజోలుకు, ఎస్. వెంకటేశ్వర్లు జెడ్పీహెచ్ఎస్ కు, కొలుపుల వీరన్న జెడ్పీహెచ్ఎస్ జయంతి కాలనీకి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, పూలదండలు వేసి ఘనంగా సన్మానం చేశారు. అభినందన సభలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం పాల్గొని మాట్లాడారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులపై సంఘానికి గర్వంగా ఉందని పేర్కొన్నారు. వారు బాధ్యతతో వ్యవహరిస్తూ, తమ తమ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా స్కూల్ అసిస్టెంట్లుగా అంకితభావంతో పనిచేశామని, ఇప్పుడు ప్రధానోపాధ్యాయులుగా తమ బాధ్యతలు మరింత పెరిగాయని పేర్కొన్నారు. గతంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పనిచేసినట్లు, ఇకపై గ్రామ ప్రజల సహకారంతో తమ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఏ. సువర్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, చీకటి ఉపేందర్, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, మహబూబాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఘనపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి, కురవి మండల అధ్యక్షుడు గుండ్ల విజయకుమార్, బయ్యారం మండల నాయకులు గుగులోత్ కిషన్, ఎం. భావ్ సింగ్, గార్ల మండల నాయకులు జి. బాలాజీ, పాపావత్ యాదగిరి, గుగులోత్ సంతు, దబ్బా నరేష్, బి. మంగీలాల్, సోమ రవి, సజ్జనం వెంకటేశ్వర్లు, మోహన్ నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉచితంగా విద్యా, వైద్యం అందే వరకూ ప్రభుత్వాలపై పోరాడుదాం




**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 8:–** ప్రజలకు ఉచితంగా విద్యా వైద్యం అందే వరకు ప్రభుత్వాలపై పోరాడాలని ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం.సుధాకర్ అన్నారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే అమర మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వైద్యం ప్రభుత్వ రంగాలలో కొనసాగించాలని జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఏఐఎఫ్డివై, ఏఐఎఫ్డిఎస్ నలగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని జ్యోతిరావు పూలే బిసి భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఏఐఎఫ్డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొంద పరిచిన ప్రజలకు ఉచితంగా అందవలసిన ప్రాథమిక అవసరాలలో విద్య, వైద్యం అత్యంత కీలకమని గుర్తు చేశారు. అలాంటి విద్యా వైద్యం సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని ఆరోపించారు. పాలకవర్గాలు స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలకు అందవలసిన ప్రాథమిక సదుపాయాలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసి రాష్ట్రాన్ని, దేశాన్ని ఏలుతున్నారని ఆరోపించారు. అలాగే వైద్యం సామాన్య ప్రజలకు పెను భారంగా మారిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు వైద్య వ్యవస్థను ప్రైవేటు సంస్థలకు అప్ప చెప్పి ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సదుపాయాలు లేకుండా సిబ్బంది లేకుండా నీరుగార్చే విధానానికి ఒడిగట్టిందని అన్నారు. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్యా వరకు సామాన్య మధ్యతరగతి ప్రజలు ఉచ్చితంగా చదువుకునే పరిస్థితి లేకుండా ప్రభుత్వాలు తమ విధానాలను చూపిస్తున్నాయని అందులో భాగంగానే రెండు రంగాలకు ప్రతి ఏటా దేశ, రాష్ట్ర ఆర్థిక బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకపోవడం స్పష్టత ఏర్పడుతుందన్నారు. ఆనాడు మద్దికాయల ఓంకార్ విద్య, వైద్యం ప్రజలకు ఉచితం కావాలని చట్టసభలలో గర్జించారని స్ఫూర్తితో ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందే వరకు యువజన, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. ఏఐఎఫ్డిఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి అధ్యక్షుడు జరిగిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, బీసీ సంఘం నాయకులు శ్రీరాములు, ఏఐఎఫ్డిడబ్ల్యూ జాతీయ కమిటీ సభ్యులు వసుకుల సైదమ్మ, ఏఐఎఫ్బి జిల్లా అధ్యక్షులు పరంగిరాము, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ముండ్లగిరి కాంతయ్య, ఎరుకల కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వజిగిరి అంజయ్య, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు మనుల అరుణ, బీసీ సంఘం నాయకులు నాగేశ్వరరావు, ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి వసుకుల భరత్, ఏఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి వసుకుల కిరణ్ పాల్గొన్నారు.

## ఏఐఎఫ్డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్

## మెదక్ జిల్లాలో దారుణం..

**మెదక్-నవభూమి:** కన్న తండ్రి అయి ఉండి సభ్య సమాజం తలదించుకునే పని చేశాడు. 10 ఏళ్ల కన్న కుమార్తెపై ఆ తండ్రి ఆగమయ్య (35) పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఆ బాలిక బయటకు చెప్పుకో లేకపోయింది. అయితే ఆ బాలిక తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. దీంతో ఏం జరిగిందంటూ ఆ బాలికను కన్నతల్లి ఆరా తీసింది.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 8:–** మిర్యాలగూడ వన్ టౌన్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి ఒన్ టౌన్ ప్రధాన కార్యదర్శులు కొంగరి వెంకటరమణ, మూలరాజరెడ్డి ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గించినందుకు గాను నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది కేవలం పన్ను సంస్కరణ కాదు దేశ ఆర్థిక వ్యవస్థను పునః నిర్మించిన ఒక గొప్ప చర్యని సబ్బండ వర్గాల 140 కోట్ల దేశ ప్రజలందరికీ ఉపశమనం కలిగించిన చర్యఅని జీఎస్టీ సంస్కరణ వల్ల 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగడానికి నిరంతరం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న మోడీకి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు బంటు సైదులు రేపాల పురుషోత్తంరెడ్డి, ఎడ్ల రమేష్, సజ్జల నాగిరెడ్డి ముక్కపాటి వెంకటేశ్వరరావు చిల్లంచర్ల అభి, నక్కరవి మంద శివ, బొట్టు సోములు దాసరాజు శివ ఉబ్బ పెల్లి నంద మహిళా మోర్చా నాయకులు ఎడ్ల శృతి నాగరాజు పాల్గొన్నారు.

## డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయమందించిన యూనియన్ సభ్యులు



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 8:–** మిర్యాలగూడ లైట్ మోటార్ వెహికల్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు. సీనియర్ డ్రైవర్ ఏడిఆర్. బాబాయ్ గత నెల 24న మృతి చెందారు. సంఘం గౌరవ అధ్యక్షులు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్ పిలుపుమేరకు సభ్యులు సేకరించిన 20,600 రూపాయలను సోమ వారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సయీద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న సభ్యులకు సంఘ నాయకులు అండగా ఉండాలన్నారు. సభ్యులు కలసికట్టుగా ఉన్నప్పుడే ఏదైనా సాధించ వచ్చు అన్నారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు షేక్ సయ్యద్. అస్గర్ అలీ. పాష. షఫీ. చోటు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మండలానికి 16మంది జిపిఓలు

**లిరెవిన్యూ శాఖకు గౌరవం తీసుకురావాలి..**

**తహసీల్దార్ సురేష్ కుమార్**



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 8:–** మిర్యాలగూడ తహసీల్దార్ పరిధిలో 15 క్లస్టర్లకు 16మంది గ్రామ పాలన అధికారులు(జీపీఓలు) సోమవారం తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ సమక్షంలో విధుల్లో చేరారు. మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాతిలు, 24 రెవిన్యూ గ్రామాలు ఉండగా వాటిని 15 క్లస్టర్లుగా ఏర్పాటు చేసి గ్రామ పాలన అధికారులను నియమించామని తహసీల్దార్ తెలిపారు. క్లస్టర్ లోని గ్రామాల్లో భూ భారతి తదితర సమస్యలను జిపిఓల ద్వారా పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. విధుల్లో చేరిన జిపిఓలకు తహసీల్దార్ సురేష్ కుమార్ దిశానిర్దేశం చేశారు. రెవిన్యూ శాఖకు గౌరవం తెచ్చేలా పని చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రజినీకాంత్, సీనియర్ అసిస్టెంట్ ఎంఎ. మతీన్, ఆర్ఐలు టీ. రామకృష్ణ, కృష్ణయ్యలున్నారు.

## ఎంపీటీసీ ప్రాదేశిక నియోజకవర్గంలో ఓట్ల తేడాను సరి చేయాలని ఎంపీడీవోకు వినతి పత్రం

**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి ఎంపీడీవో సరోజ కు సోమవారం. మాజీ జడ్పిటిసి. పెండెం శ్రీనివాస్. బి ఆర్ఎస్ అధ్యక్షులు గుగులోతు కృష నాయక్. సిపిఎం కార్యదర్శి ఎస్ కే యాకూబ్.వి. శంబిరెడ్డి ప్రాదేశిక నియోజకవర్గం గరిడేపల్లి వన్ టు మరియు పొనుగోడు వన్ టు ప్రాదేశిక నియోజకవర్గం ఓట్లు సమానంగా ఉండాలని ఈ నాలుగు సెంటర్లలో ఓట్ల తేడా అధికంగా ఉండటం వల్ల అభివృద్ధిలో కూడా ఆటంకం ఏర్పడే అవకాశం ఉందని వారు కోరారు ఈ విషయమై పరిశీలించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరు వారు వినతి పత్రం అందించారు .



# చంద్రగ్రహణ సమయాన మూఢనమ్మకాలను పటాపంచలు

**స్నాక్స్ టీ సేవించిన జెవివి, ప్రజా సంఘాల బాధ్యులు**

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 7:-** ఆదివారం రాత్రి 8:30 నుండి 12:గంటల వరకు చంద్రగ్రహణం ఏర్పడనుంది.దీనివల్ల అనర్థాలు జరుగుతాయని, ఆ సమయంలో ఆహారం గాని, పానీయాలు గాని తినకూడదని కొంతమంది భయపెడుతున్నారు. చంద్రుడు నీడలోకి వెళ్తే మన శరీరానికి ఏమవుతుంది, చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తే మన జీవితంలో దురదృష్టం ఎందుకు వస్తుంది, ఆకాశంలో జరిగే సహజ సంఘటనకు భోజనంతో, ఆరోగ్యం సంబంధం లేదని పాతపంచాలు చేస్తూ జానవిజ్ఞాన వేదిక, ప్రజాసంఘాల బాధ్యులు గ్రహణం వేళ రాత్రి టీ స్నాక్స్ సేవించారు. శాస్త్రం చెబుతున్నది మాత్రం స్పష్టమే చంద్రగ్రహణం అనేది భూమి, సూర్యుడు, చంద్రుడు ఒక సూటి రేఖలోకి రావడం వలన జరిగే సహజ ఖగోళ సంఘటన భయపడాల్సింది ఏమీలేదు, మూఢనమ్మకాలను బలంగా ఖండిస్తూ, ప్రజలకు నిజం తెలియజేయడానికి కలసి చంద్రగ్రహణ సమయానికే తేనీరు సేవిస్తూ శాస్త్రీయ అవగాహనను నిరూపిద్దామని కార్యక్రమం నిర్వహించామని వేదిక జాతియ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామరావు, జిల్లా అధ్యక్షుడు జి. సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కోలా శ్రీనివాస్, యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్కశ్రీనివాసచారి, డిటీఎఫ్ నాయకులు బిక్షయ్య, కిరణ్మయి, బీసం రామయ్య, తెలంగాణ హాఫీజ్ పాల్గొన్నారు.




## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్ల శ్రీలత రెడ్డి గారి ఆదేశాల మేరకు బిజెపి కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ని సులభతరం చేస్తూ పేద రైతు మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు ఈ సందర్భంగా మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం పరిచారు పేదల సంక్షేమమే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామినేని కృష్ణయ్య జెనిగల శ్రీనివాస్ ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నర్సింగు నాగ సైదులు కుక్కడపు లక్ష్మయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి కామ్పాటి రాజు గుగులోతు రాజు నాయక్ మండవ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల క్రీడా పోటీల్లో పొనుగోడు విద్యార్థుల ప్రభంజనం



**గరిడేపల్లి-నవభూమి:** మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొనుగోడు విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రభంజనం చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారి తెలిపారు.సోమవారం పాఠశాల ప్రాంగణంలో వివిధ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో చూపించిన ప్రతిభ అమోఘమైంది అన్నారు. మండలంలో పొనుగోడు విద్యార్థులు చూపిన ప్రతిభ మన పాఠశాలకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు.ఇందులో కబడ్డీ అండర్ 14 బాలుర విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని, కబడ్డీ అండర్ 17 లిబాలికల విభాగంలో ద్వితీయ స్థానంతో ప్రతిభ చాటారన్నారు. ఖో - ఖో అండర్లి 14 లిబాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించి, వాలీబాల్ క్రీడలో అండర్లి 14 లిబాలుర విభాగంలో ద్వితీయ స్థానం, అండర్లి 17 లిబాలుర విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు, ఇదే వాలీబాల్ క్రీడలో అండర్లి 17 లిబాలికల విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుని సత్తా చాటిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలన్నారు. ఇంతటి క్రీడా విజయాలను అందించడానికి విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యాన్ని అందించి ఏకలవ్యుడిలా శిక్షణ కొనసాగించిన క్రీడా ఉపాధ్యాయులు కె రాంప్రసాద్‌ని పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.ఈ సంబురాల్లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కట్ట శ్రీను, ప్రభాకర్, శ్రీనివాస్, పంతంగి శ్రీనివాస్, నగేష్, కోటేశ్వరరావు, మణికుమారి, జ్యోతి, సుజాత,అరుణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్తికొండ రామ్ రెడ్డి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు



**గరిడేపల్లి-నవభూమి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గడ్డిపల్లి నందు ఉప్పధ్యాయునిగా బోధనను అందిస్తున్న గుత్తికొండ రాంరెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, తోటి ఉప్పధ్యాయులు మరియు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసారు. గుత్తికొండ రాంరెడ్డి 1996 లో ఉపాధ్యాయ వృత్తి ని చేపట్టి గత 25 సంవత్సరాలనుండి ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయునిగా విధులను నిర్వహిస్తున్నారు, విద్యార్థులకు విద్యాబోధన తో పాటు చెట్ల పెంపకం విద్యార్థిని విద్యార్థులకు 40 జతల స్పోర్ట్స్ డ్రెస్సులను అందించడం డొనేట్ చేయడం.విద్యార్థులకు ఇంగ్లీష్ వొకాబులరీ బుక్స్, డిక్షనరీ డొనేట్ చేయడం. యన్ఎంఎంఎస్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం క్యాష్ రివార్డులు మరియు ఇతర స్టేషనరీ ఐటమ్స్ లను డొనేట్ చేయడం. ఇన్స్పైర్ ఇన్నోవేషన్ మనాక్ లో భాగంగా విద్యార్థులచే ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ లను తయారు చేయించి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులను తీసుకువెళ్లడానికి ప్రోత్సహించారు. ఇవే కాకుండా విద్యార్థుల విద్యకు కావలసిన ఆర్థిక సదుపాయాలు అందించడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయడంలో తమ వంతు కృషి చేస్తూ విద్యార్థులకు విద్యపై ఆసక్తి కనబరిచేలా ప్రోత్సహించడంలో ముందంజలో ఉంటూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతున్నారు.

### ఘోర ప్రమాదం.. లారీని వెనక నుంచి ఢీకొన్న కారు

రంగారెడ్డి-నవభూమి: జిల్లాలోని ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఇబ్రహీంపట్నం మండలం బొంగులూర్ ఔటర్ రింగ్ రోడ్డుపై లారీని వెనుక నుంచి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పెద్ద అంబర్‌పేట్ నుంచి బొంగులూర్ వైపు వెళ్తుండగా ఈరోజు (శుక్రవారం) తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

## ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలపై ఆయా పార్టీల నాయకులతో ఎంపీడీవో శ్రీనివాసరావు సమావేశం



**వీపనగండ్ల సెప్టెంబర్ 9 నవభూమి -** వీపనగండ్ల మండల కేంద్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై ఆయా పార్టీల నాయకులతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల పరిధిలో ఉన్నటువంటి ఓటర్స్ జాబితా 23,681 అందులో స్త్రీ ఓటర్లు 11.773, పురుష ఓటర్లు 11.907, అందులో ఆదర్ 1 ఓటర్ జాబితాని తెలిపారు. అలాగే ఎంపీటీసీలు 8, జడ్పిటిసి 1, పోలింగ్ కేంద్రాలు 39, సమస్యత్మక కేంద్రాలు 32 ఏర్పాటు ఉంటాయని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సహాయం

### రూ. 74,938 చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### కృత్ణతలు తెలిపిన బాలిక కుటుంబ సభ్యులు



**సిరిసిల్ల సెప్టెంబర్ 8 నవభూమి బ్యూరో -** ఓ బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి భాగ్య కూతురు వెన్నెముకకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నది. వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను ఆ కుటుంబ సభ్యులు కలిసి విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ బాలిక వెన్నెముక శస్త్ర చికిత్స కోసం రూ. 74,938 ఆర్థిక సహాయం చెక్కును మిడిదొడ్డి భాగ్యకు సోమవారం అందజేశారు. తమ కూతురు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు మిడిదొడ్డి భాగ్య, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగిస్తే ఇక తిరుగుబాటే..!

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** గిరిజన యువ నాయకులు, లంబాడి ఐక్యవేదిక మండల చైర్మన్ నరేందర్ నాయక్ ఆగ్రహంలి లంబాడాలపై అసత్య ప్రచారం చేస్తున్న నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయాలి ఎస్టీ జాబితా నుంచి బంజారా, లంబాడీ, సుగాలి గిరిజనులను తొలగించాలన్న కుట్రను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని గిరిజన యువ నాయకు




## విద్యుత్తు రంగ కమిటీల పునర్వ్యవస్థీకరణ

**హైదరాబాద్-నవభూమి:** విద్యుత్తు రంగంలో వ్యూహాత్మక ప్రణాళిక, సమన్వయం కోసం అపెక్స్ కమిటీ(తెలంగాణ పవర్ ప్లానింగ్ కో-ఆర్డినేషన్ కమిటీ-టీజీపీపీసీసీ)తో పాటు పవర్ ట్రేడింగ్ కమిటీ, బ్యాలెన్సింగ్ అండ్ సెటిల్‌మెంట్ కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ జీవో నెం.33ను జారీ చేశారు. ఇదివరకు అపెక్స్ కమిటీలో ముగ్గురు మాత్రమే(ట్రాన్స్‌కో, ఉత్తర, దక్షిణ డిస్కంల సీఎండీలు) ఉండేవారు. తాజాగా ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శికి కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇక ముందు ఏ విద్యుత్ కొనుగోలు ఒప్పందం జరిగినా... ఆ ఒప్పందంపై ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి విధాన నిర్ణయం తీసుకోనున్నారు. ఇక పవర్ ట్రేడింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ట్రాన్స్‌కో డైరెక్టర్(ఫైనాన్స్) ఉండనున్నారు. బ్యాలెన్సింగ్ సెటిల్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ట్రాన్స్‌కో డైరెక్టర్(కమర్షియల్) వ్యవహరిస్తారు.

**దేవాదాయ కమిషనర్‌గా శైలజా రామయ్యర్**

దేవాదాయ శాఖ కమిషనర్‌గా శైలజా రామయ్యర్‌కు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు శైలజా రామయ్యర్ కమిషనర్ బాధ్యతలు నిర్వహించనున్నారు. కాగా ఆమె ఇప్పటికే దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు.



## మరకత సూత్ర శివాలయాన్ని దర్శించుకున్న సినీనటుడు సురేష్



**నవభూమి శంకర్పల్లి సెప్టెంబర్ 8-** శంకర్పల్లి మండల పరిధిలోని చందిప గ్రామ శివారులో 11 వ శతాబ్దం మారకథ శివాలయాన్ని సురేష్ నటుడు ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయ అర్చకులు సాయి శివ ప్రమోద్ ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయ నిర్వాహకులు నటుడిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటాన్ని బహుకరించారు మరకత లింగాన్ని దర్శించుకోవడం ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పండిట్, పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేయాలి :టీపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్ సెప్టెంబర్ 8, నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.ఎఫ్) తరఫున జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న పండిట్, పి.ఈ.టి పోస్టులను తగిన రీతిలో అప్గ్రేడ్ చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని వినతిలో పేర్కొన్నారు. అలాగే సీఆర్టీ బోధన సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, జీపీఎస్ పాఠశాలల్లో శౌచాలయాల నిర్వహణ కోసం స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి, లేకపోతే నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని సంఘం నేతలు స్పష్టంచేశారు.

## తెరుచుకున్న ఆలయాలు

### యాదగిరిగుట్ట ఆలయ మాడవీధుల సంప్రోక్షణ ఫ

### ఉదయం 8.15 గంటలకు సర్వ దర్శనాలకు అనుమతి


**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 8, నవభూమి ప్రతినిధి:** సంపూర్ణ చంద్రగ్రహణం తర్వాత యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం, పాతగుట్ట, శివాలయాలను సోమవారం వేకువజామున తెరిచారు. ప్రధానాలయం, ఉప, అనుబంధ ఆలయాలను 3.30గంటలకు తెరిచిన ఆలయ అధికారులు ఉదయం ఐదు గంటల వరకు శుభ్రం చేశారు. అనంతరం ఆలయం, మాడవీధుల్లో ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ అర్చకులు సంప్రోక్షణ చేపట్టారు. సుమారు 14 గంటల (ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మూసిన ఆలయాన్ని సోమవారం వేకువజామున 3.30గంటలకు తెరిచారు) తర్వాత నిత్య పూజలు ప్రారంభమయ్యాయి. మూల మంత్ర హోమం జరిపి నవకలశస్నపనం అనంతరం స్వామివారి నిజాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, బిందె తీర్థం, తిరువారాధన, బాలభోగం, నిజాభిషేకం అనంతరం నిత్య కైంకర్యాలు యథావిధిగా కొనసాగాయి. ఉదయం 8.15గంటలకు భక్తులను సర్వదర్శనాలకు అనుమతించారు. కొండకింద వ్రత మండపాల్లోనూ వ్రతాలు, వాహన పూజలు పునఃప్రారంభించారు. గ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం రద్దు చేసిన స్వామివారి ఊరేగింపు సేవలు, అర్చన, ఆరాధన, శయనోత్సవం ఆలయ ప్రధానార్చక బృందం చేపట్టింది.

**శివకేశవులకు విశేష పూజలు**

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి కొండపై సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. సంపూర్ణ చంద్రగ్రహణం అనంతరం వేకువజామున ప్రధానాలయంలో స్వయంభు స్వామిఅమ్మవారికి వైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారి శివాలయంలో స్ఫటికమూర్తులకు శైవాగమశాస్త్ర రీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు.

## రాజ్యాంగం పట్ల అవగాహన ఉన్నవారే ఉపరాష్ట్రపతిగా ఉండాలి

**ఢిల్లీ-నవభూమి:** ఉపరాష్ట్రపతి పదవిఅధికారం కాదు.. అది గౌరవ ప్రదమైన రాజ్యాంగ పదవి అని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఉద్ఘాటించారు. ఉపరాష్ట్రపతి పదవికి తాను సరైన వాడినని...అర్హులైన వారిని నిర్ణయించుకొని ఓటేయాలని ఎంపీలను కోరారు. ఇవాళ(బుధవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన స్థానమే ఉపరాష్ట్రపతి పదవి అని నొక్కిచెప్పారు. దాదాపు 55 ఏళ్ళ రాజ్యాంగంతో సుదీర్ఘమైన ప్రస్తానం చేసిన తనకన్నా ఈ పదవికి అర్హులైన వారెవరు ఉంటారని ప్రశ్నించారు సుదర్శన్ రెడ్డి. రాజ్యాంగాన్ని అన్వయించడం, అనునిత్యం నిత్య విద్యార్థిగా ఔపాసన పట్టిన వాడినని...దానికి కొనసాగింపే ఉపరాష్ట్రపతి పదవి...అందుకే ఈ పదవికి పోటీ చేయడానికి అంగీకరించానని సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగం పట్ల అవగాహన గల వ్యక్తి కావాలనుకొని తనను ఇండియా కూటమి అభ్యర్థిగా నిలబెట్టాలని భావించారని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి పదవి అత్యున్నత రాజ్యాంగ పదవి అని ఎన్నుకోవాల్సింది ఎంపీలే కాబట్టి అర్హులైన వారిని ఎన్నుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల పట్ల సమాన దృక్పథం కలిగి సభను సజావుగా నడపాలనుకుంటున్నానని చెప్పుకొచ్చారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని వారు విజ్ఞులు, దూరదృష్టి గలవారని తెలిపారు. సమాజం పట్ల పూర్తి అవగాహన గల వారు... వారు సరైన నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నానని జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.



## అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడేనా..?

### మట్టి, మొరం తరలింపుపై గ్రామస్థుల ఆందోళన

### రోడ్లు చెడిపోతున్నాయంటూ వాహనాల అడ్డగింత

### అయినా ఖాతరు చేయని అక్రమార్కులు

### ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇతర ప్రాంతాలకు తరలింపు..?



**మంచిర్యాల, సెప్టెంబర్ 8, నవభూమి ప్రతినిధి:** పర్మిట్‌లు ఉన్నాయన్న పేరుతో మట్టి, మొరం ఇష్టారీతిన తరలిస్తు న్నా రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామస్థులు ఆందోళనబాట పడుతున్నారు. భా రీ వాహనాల రాకపోకలతో రోడ్డంతా బురదమయంగా మా రి, కాలినడక వెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నా మని మొర పెట్టుకున్నా...వినేవారు కరువయ్యారు. గతం లోనూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గుట్ట లో మట్టి తవ్వకాలు జరుపుతూ ఇతర ప్రాంతాలకు తర లిస్తున్న విషయమై 'కరుగుతున్న గుట్ట' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' జిల్లా అనుబంధంలో కథనం ప్రచురితమైంది. దండేపల్లి మండలం వందురుగూడ శివారులో గ్రామ శివారులో సర్వే నంబర్ 9లో సుమారు 70 ఎకరాల్లో గుట్ట విస్తరించి ఉంది. గుట్టలో ఉన్న మొరం, మట్టి మంచి నాణ్యతతో కూడింది కావడంతో దానికి రెక్కలు వచ్చాయి. ధన దాహంతో స్థానికంగా కొందరు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి గుట్టలో అక్రమ తవ్వకాలు చేపట్టడమే గాకుండా, బ హిరంగంగా రియల్ ఎస్టేట్ వెంచర్లకు మొరం, మట్టి తర లిస్తూ అక్రమ మార్గంలో లక్షలు సంపాదిస్తున్న విషయా న్ని 'ఆంధ్రజ్యోతి' తన కథనం ద్వారా వెలుగులోకి తెచ్చింది. దీంతో కొంతకాలంపాటు స్తబ్దంగా ఉన్న అక్రమార్కులు, అనంతరం అనుమతులు తెచ్చుకున్నామని ప్రచారం చేసు కుంటూ ఇటీవల మళ్లీ తవ్వకాలు ప్రారంభించారు.

**సోలార్ ప్రాజెక్టు అవసరాల పేరుతో...**

మండలంలోని అందుగులపేట గుట్టపై మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ప్రత్యేక చొరవతో ఒక మెగావాట్ సామర్థ్యంగల ఇందిరా మహిళాశక్తి సోలార్ పవర్ ప్రాజెక్టుకు రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో రూపకల్పన చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు రెండు నెలల క్రితం శంకుస్థాన చేశారు. దాని సమీపంలోనే రాష్ట్ర ప్రభుత్వ పథకమైన యంగ్ ఇం డియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనం నిర్మా ణం కూడా జరుగుతోంది. దీంతో వాహనాల రాకపోకల కో సం గుట్టపైన చదును చేశారు. వాహనాలు పైకి వెళ్లేందు కు రోడ్డును నిర్మించాల్సి ఉండగా, గుట్టలో తవ్విన మొరం, మట్టిని ఇందుకోసం వినియోగిస్తున్నారు. ఇదే అదునుగా తవ్విన మొరం, మట్టిని గుట్ట చుట్టూ ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది.

**ఇందిరమ్మ ఇళ్లకు వినియోగిస్తున్నామని...!**

వందురుగూడ సమీపంలోని గుట్టలో మొరం, మట్టి తవ్వకాలకు అనుమతులు పొందామని చెబుతున్నప్పటికీ, నిబంధనల మేరకు ఆ మట్టిని కేవలం ఇందిరమ్మ ఇళ్ల అ వసరాలకు మాత్రమే వినియోగించాల్సి ఉంది. అదికూడా దండేపల్లి మండల పరిధిలో మాత్రమే లబ్ధిదారులకు అం దజేయాలి. ఈ విషయం మైనింగ్ శాఖ జారీ చేసిన ప్రొసీడింగులోనే పేర్కొనడం గమనార్హం. అలా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అనుమతులు పొందిన కాంట్రాక్టర్లు గుట్టలో తవ్విన మట్టిని మండల పరిధులు దాటి ఇతర ప్రాంతా లకు తరలిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల వైఖరి కారణంగా గుట్ట కరిగిపో తుండగా, ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరిలిస్తున్న మ ట్టి రూపేణా ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడుతోంది. అలా మట్టి తరలింపుతో వచ్చిన సొమ్ము కాంట్రాక్టర్ల జే బుల్లోకి వెళుతున్నట్లు తెలుస్తోంది

**గ్రామస్థుల ఆందోళన....**వందురుగూడలో అనుమతుల పేరిట మొరం, మట్టి తవ్వకాలు జరుపుతున్న కాంట్రాక్టర్లు భారీ వాహనాలు ఉ పయోగిస్తూ వాటిని తరలిస్తున్నారు. దీంతో రోడ్డంతా పెద్ద పెద్ద గుంతలుగా మారి, బురదమయం అవుతుందని వం దురుగూడ గ్రామస్థులు ఆందోళనలకు పూనుకుంటున్నా రు. భారీ వాహనాల రాకపోకల కారణంగా ఇటీవల కురి సిన వర్షాలకు రోడ్డంతా కాలినడకన కూడా నడవలేని స్థి తికి చేరుకుంది. దీంతో కోపోద్రిక్తులైన గ్రామస్థులు వాహ నాలను అడ్డుకొని తమ నిరసనను తెలిపారు. దీంతో రెండు మూడు రోజులపాటు తవ్వకాలు నిలిపివేసిన కాం ట్రాక్టర్లు ఇటీవల మళ్లీ ప్రారంభించారు. దీంతో గ్రామస్థులు మళ్లీ ఆందోళనకు దిగారు. ఈ విషయమై గ్రామస్తులు అ ధికారులకు మొరపెట్టుకున్నా, పట్టించుకోవడం లేదనే అభి ప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుట్టలో మట్టి, మొరం తవ్వకాలను నిలిపివేయాలని కోరుతున్నారు.


## ఫోటో ఎక్స్పో 2025 పోస్టర్ ఆవిష్కరణ

### కరపత్రికను ఆవిష్కరించిన జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భోగచంద్రశేఖర్

భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 8:హైదరాబాదులోని నార్సింగ్ లో రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్పో2025ను విజయవంతం చేయాలని జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భోగచంద్రశేఖర్ కోరారు. పురపాలక కేంద్రంలో సోమవారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఈ సందర్భంగా స్థానిక నేతన్న విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు దోర్నాల గణేష్ తో కలిసి పోస్టర్ని ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్స్ కోసం నూతన టెక్నాలజీని అందించే విధంగా నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్పోనుజిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అంత అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటుజిల్లా ప్రధాన కార్యదర్శి చిల్ల హరి రెడ్డి ,కోశాధికారి తునికి దశరథ ,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల రామకృష్ణ,ఉపాధ్యక్షులు కేమ విష్ణుమూర్తి , సీత శ్రవణ్ , ప్రధాన కార్యదర్శి మక్తాల కృష్ణ , సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానందం,కోశాధికారి రవ్వ నవీన్, కార్యవర్గ సభ్యులు,సకినాల సిద్దేశ్వర్,చెరుపల్లి గణేష్,ఎర్రవాల స్వామి, పెండెం బాల్ లింగం, కంచిగట్ల జంగయ్య ,దోర్నాల సదానందం, దొడ్డమోని వంశీధర్, చెక్క శ్రీనివాస్, ఎల్లేష్.,నరేష్, మహేందర్, రామేశ్వర్ పాల్గొన్నారు



# సమృద్ధిగా యూరియా: ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి-నవభూమి:** రాష్ట్రంలో యూరియా లభ్యత సమృద్ధిగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. దానిని సమర్థంగా, సక్రమంగా రైతులకు అందేలా చూడాలని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి యూరియా సరఫరా, ఉల్లి కొనుగోలు, తురకపాలెంలో ఆరోగ్య పరిస్థితిపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 టన్నుల యూరియా అందుబాటులో ఉందని.. మరో 10 రోజుల్లో 23,592 టన్నులు రాష్ట్రానికి వస్తుందని అధికారులు ఆయనకు వివరించారు. వెంటనే సీఎం అక్కడికక్కడే కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రి జేపీ నడ్డాతో ఫోన్లో మాట్లాడారు. కాకినాడ తీరానికి చేరుకున్న నౌకలోని యూరియాలో 7 రేకేలను తమకు కేటాయించాలని కోరగా.. నడ్డా సానుకూలంగా స్పందించారు. దీంతో రాష్ట్రానికి అదనంగా 50 వేల టన్నులు కేటాయించినట్లయిందని అధికారులు చెప్పారు. యూరియా పంపిణీలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి, ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని సీఎం ఆదేశించారు. 'నిత్యావసర వస్తువుగా ఉన్న యూరియాను బ్లాక్ మార్కెట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కొందరు కావాలని రాజకీయ దురుద్దేశాలతో చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాలి. ఇదే సమయంలో... అధిక మోతాదులో ఎరువుల వాడకంతో కలిగే నష్టాన్ని రైతులకు వివరించాలి. ఎరువుల వినియోగాన్ని తగ్గించిన రైతులకు ప్రోత్సాహకంగా సబ్సిడీని వారి ఖాతాల్లో జమ చేసే విధానంపై చర్యలు తీసుకోవాలి. వచ్చే రబీ సీజన్‌కు ఇప్పటికే యూరియా సరఫరా ప్రణాళికలు సిద్ధం చేయాలి' అని నిర్దేశించారు. యూరియా సరఫరాపై మరోమారు జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజన్‌లో ముందుగానే సాగునీరు ఇవ్వడం వల్ల పంటల సాగు ఎక్కువ చేశారన్నారు.


## బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి

### భాజాపా మండల అధ్యక్షురాలు చీకటి లక్ష్మీ ప్రసన్న



**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి :** భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్తామని దెందులూరు మండలం భాజపాధ్యక్షులు చీకటి లక్ష్మి ప్రసన్న అన్నారు. మంగళవారం దెందులూరు మండలంలోని కొత్త కమ్మవారిగూడెం పాత కమ్మవారిగూడెం, దెందులూరు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను కూటని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.భాజాపా సీనియర్ నాయకులు మందూరి బుజ్జి గోపాల్,దాసరి వీర్రాజు, తోట ఆంజనేయులు, చీకటి ప్రభు చౌదరి, భాజపా నాయకులు. పాల్గొన్నారు.

## దళిత రైట్ ఫోరం నాయకులు నూకపెయ్య కార్తీక్ మృతి



**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి :** ఏలూరు నగరానికి చెందిన ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరమ్ నాయకుడు నుకపెయ్యి కార్తీక్ 45 గుండె పోటుతో సోమవారం మృతి చెందారు. శాంతినగర్ లోని ఆయన ఇంటి వద్ద ఉండగా ఒకసారిగా గుండెపోటు రావడంతో వెంటనే కుటుంబ సభ్యుల అతన్ని ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు పర్యశించిన వైద్యుల్లతను అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. కార్తీక్ మృతికి నగరంలోని దళిత సంఘాలు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపాయి.

## చంద్రగ్రహణం అనంతరం తెలుసుకున్న శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయం



**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి :** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయాన్ని మూసివేసిన ప్రధానార్చకులు మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయాన్ని తెలిసి ఆలయంలో సంప్రోక్షణ చేసి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు అనంతరం భక్తులు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకున్నారు.

## దోమలు పెరగకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**దెందులూరు సెప్టెంబర్ 8 నవ భూమి :** వర్షాకాలంలో దోమలు కుట్టడం ద్వారా, నీటి కాలుష్యము ద్వారాను మనకి అంటు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది కాబ ట్టి పట్టణ ప్రజలు పట్టణ ఆరోగ్య కేంద్రం సేవలు వినియోగించుకో వాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు గజ్జల వారి చెరువు పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శించి అక్కడ రోగులతో మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు ఎక్కువగా కురవడం వలన దోమలు వృద్ధి చెంది దాము కాటు ద్వారా మనకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా మొదలుకు జ్వరాలు సంక్రమించే అవకాశం ఉంది అలాగే నీటి కాలుష్యము ద్వారా టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు కామెర్లు, జిగట విరోచనాలు ( డీసెంట్రీ ) మొదలగు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు దోమలు వృద్ధి చెందే నీటి నిల్వ ప్రాంతాలైన తొట్టెలు డ్రమ్ములు, వర్షపు నీటి నోవా ప్రాంతాలు రుబ్బు రోలు ఫ్లవర్ వాసులు ఫ్రిజ్ వెనుక బాక్స్ ఎయిర్ కూలర్స్ వారానికి ఒకటే లేఖ రెండు సార్లు పరిశుభ్రపరుచుకోవాలని తద్వారా దోమల వృద్ధిని అరికట్టుకోవచ్చని దోమ కుట్టకుండా చూసుకోవాలని సూచించారు , కాచి చల్లార్చి నీళ్లు త్రాగాలని, వేడివేడి ఆహార పదార్థాలు భుజించాలని రోడ్ల పక్కన అమ్మే ఆహార పదార్థాలు తినరాదని ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని అప్పుడే టైఫాయిడ్ డయేరియా వంటి వ్యాధులు నరికట్టుకోవచ్చని సూచించారు, భోజనానికి ముందు హ్యాండ్ వాష్ చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గజ్జల వారి చెరువు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**మునగపాక-నవభూమి:** మండలంలోని నారాయుడుపాలెంలో విద్యుదాఘాతానికి గురై రైతు మృతిచెందారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ పి.ప్రసాదరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని నారాయుడుపాలెం గ్రామానికి చెందిన రైతు ప్రసాదుల సన్యాసిరావు (46) సోమవారం మధ్యాహ్నం పొలం పనుల్లో భాగంగా కల్లానికి బయలుదేరారు.

దారిలో గట్టుపై పడిఉన్న కరెంటు వైర్లు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సమీపంలో వున్న రైతులు చూసి ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. భార్య వెంకటలక్ష్మి, కుటుంబ సభ్యులు వచ్చి కన్నీరుమున్నీరు అయ్యారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

## సర్వేల పేరుతో మా దుంప

# తెంచుతున్న ప్రభుత్వం!

- ఆర్టిఐ కింద సమాచారం ఇవ్వాలంటే నాకు అరవై రోజులు కూడా చాలదు!
- కార్యాలయానికి వస్తేనే వివరాలు ఇస్తాను?
- పంచాయతీ కార్యదర్శులు నిలదీత



**సంగం, నెల్లూరు జిల్లా, నవభూమి:** ఆర్టిఐ చట్టం కింద సమాచారం ఇవ్వటానికి సమయమే లేదు మాకు అరవై రోజులు కూడా చాలదు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం ఒక పక్క సర్వేల పేరుతో మా దుంప తెంచుతుంటే మద్యలో ఆర్టిఐ యాక్ట్ కింద సమాచారం అడిగే వీళ్ళేంది. సోమవారం నాడు ఆర్టీఐ యాక్ట్ అప్పీల్ విచారణ సమయంలో సంగం పంచాయితీ కార్యదర్శి సంగం మండలంలోని డిప్యూటీ ఎంపిడిఓ, ఇంచార్జి ఎంపిడిఓ జివి ఎస్‌వి ప్రసాద్‌తో ఆవేశంగా ఈ వ్యాఖ్యలు చేశారు. సమాచారం ఇవ్వలేదని ఓ కార్యకర్త అప్పీల్ చేయగా సోమవారం విచారణకు రావాలని తెలిపిన సంగం మండల ఎంపిడీఓ సెలవు పెట్టి ట్రైనింగ్ కు వెళ్ళడంతో ఇన్ చార్జ్ అధికారిగా ప్రసాద్ కి ఇచ్చారని వారు తెలిపారు. విచారణ సమయంలో ఏఓ కూడా హాజరు కావాల్సియుండగా వారు గైర్హాజరయ్యారు. ఏమిటా అని ఆరాతీస్తే వారికి ఎంపిడీఓగా ప్రమోషన్ రావడంతో తన సీటు ఎక్కడ ఉందో చూసుకోవటానికి వెళ్లారని తెలిసింది. ఆర్టీఐ యాక్ట్ క్రింద విచారణ ఉదయం 11:00గంటలకు ఉందని తెలిసి కూడా ఆమె మధ్యాహ్నం పన్నెండు గంటల తరువాత కార్యాలయానికి వచ్చారంటే విధుల నిర్వహణలో ఎంత బాధ్యతగా వ్యవహారిస్తున్నారో అర్థం అవుతుంది. ఇదిలా వుంటే.. అప్పీలుదారు కార్యాలయానికి హాజరైన తరువాత సీనియర్ అసిస్టెంట్ కార్యదర్శులను ఫోన్ చేసి పిలవడం ఆర్టీఐ యాక్ట్ కి వారు ఇస్తున్న గౌరవానికి అద్దం పడుతోంది. వచ్చిన కార్యదర్శులు ఎవరు కూడా అడిగిన సమాచారం ఇవ్వకపోగా ఆర్టీఐ యాక్ట్ నే కించపరిచేలా మాట్లాడుకోవడం వారి నిజాయితీకి నిదర్శనం. దీంతో అప్పీలుదారు కమిషన్ కు ఫిర్యాదు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అన్నారెడ్డిపాలెం కార్యదర్శి టి మల్లిఖార్జున మాత్రం ఈఓఆర్డీ అడిగిన ప్రశ్నలకు సమాచారం ఇవ్వడానికి మాకు తీరిక ఎక్కడుంది? మాకు అదే పనా అంటూ.. మా ఆఫీస్ కి వచ్చి కావలసిన సమాచారం చూసుకోమని నేను లెటర్ పంపించాను అని సమాధానం ఇచ్చారు. పెరమన పంచాయతీ కార్యదర్శి గంగాధర్ ఈ దిక్కుమాలిన ప్రభుత్వం అప్పగించిన సర్వేలు చేయలేక దానికే మా సమయమంతా పోతుందని నిర్లక్ష్యంగా, హేళనగా మాట్లాడటం ఆయన నిజాయితీకి దర్పణం పడుతోంది. ఈ తంతు అంతా చూసిన పలువురు మేధావులు పాపం వీరికి పని లేకుండా గత ప్రభుత్వం జీతాలు ఇస్తూ, వీరి పనికూడా వాలంటీర్లు ద్వారా చేపించే సరికి వీరు హాయిగా ఉన్నారని హేళన చేస్తున్నారు. కనుక ఈ ప్రభుత్వం కూడా ఈ సర్వేలు ఇతరుల నెత్తిన వేసి వీరికి ఇంటివద్ద నిద్రపోవడానికి అవకాశం ఇవ్వాలని మద్దతు తెలుపుతున్నారు.

## పదోన్నతిపై డ్వామా ఏపీడీగా శ్రీనివాస విశ్వనాథ్



**దెందులూరు, సెప్టెంబర్ 8 నవభూమి:** పదోన్నతిపై మారేడుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ను అల్లూరు సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ డ్వామా ఏపీడీగా ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం రంపచోడవరం ఎంపీడీఓగా శ్రీనివాస విశ్వనాథ్ అదనపు సేవలు అందిస్తున్నారు. ఏలూరు జిల్లాకు డీపీఓగా సేవలు అందించి మారేడుమిల్లికి బదిలీపై వచ్చిన శ్రీనివాస విశ్వనాథ్ గత సంవత్సర కాలంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం విశేష సేవలు అందించి అందరు మన్ననలు పొందారు. ఎంపీడీఓగా విధులు జాయిన్ అయిన కాలం నుండి వరుసగా 12 నెలలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణిలో మారేడుమిల్లి మండలాన్ని జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిపి రికార్డు సృష్టించారు. దేశంలో ఆస్పిరేషన్ బ్లాకుకు ఎంపిక కాబడిన మారేడుమిల్లి మండలాన్ని విద్యా, వైద్యం, పౌష్టికాహారం, సుస్థిర ఆర్థిక ప్రగతి తదితర అంశాలలో రాష్ట్రంలో ప్రధమ స్థానంలో, దక్షిణ భారతదేశంలో ఎనిమిదో స్థానంలో నిలిపి ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి కారణమై నందుకు నీతి అయోగ్ జాతీయ పురాస్కారాన్ని అందు కున్నారు. ఎంపీడీఓగా శ్రీనివాస విశ్వనాథ్ సేవా కాలంలో పంచాయతీ రాజ్ ఇన్స్టిట్యూషన్స్ బలోపేతం, పీసా చట్టం అమలు, ఆది కర్మయోగి ఆదివాసీ గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారీ, జల్ జీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు అందించడం, యోగాంధ్రా తదితర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు విశేష కృషి చేసి ఉన్నత అధికారుల నుంచి పురస్కారం అందుకున్నారు. మారేడుమిల్లి మండలంలో పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా గిరిజనులు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని 'హోమ్ స్టే ప్రణా ళికలు' తయారీకి కృషి చేసిన శ్రీని వాస విశ్వనాథ్ ప్రజా అధికారిగా, ప్రజా ప్రతినిధుల మన్ననలు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది మంది నిరుపేదలకు ఇస్తున్న సామాజిక భద్రతా పథకానికి ఎన్టీఆర్ భరోసా పేరును సూచించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకున్న శ్రీనివాస విశ్వనాథ్ మాజీ సైనికుడు కూడా. శ్రీనివాస విశ్వనాథ్ గతంలో పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల డీపీఓగా, ప్రకాశం, బాపట్ల జిల్లాల ఈడీ ఎస్సీ కార్పొరేషన్ గా అత్యుత్తమ సేవలు అందించి ప్రభుత్వ నుంచి ప్రశంసలు అందుకున్నారు. కలెక్టర్ దినేష్ కుమార్ నుంచి పురాస్కారాన్ని అందుకుంటున్న శ్రీనివాస విశ్వనాథ్.

## ఫెస్టివల్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** బీచ్ ఫెస్టివల్ ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 26, 27, 28 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు భద్రత ఏర్పాట్ల నిమిత్తం నాలుగు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు నియమించాలని చెప్పారు. ఒక రోజుకి కనీసం 80 వేల నుంచి లక్షమంది వరకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున, పర్యాటకుల సంఖ్యకు తగినట్టుగా సరిపడా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల కొరకు హెలి రైడ్స్, పారా గ్లైడింగ్, కయాకింగ్, పారాసైలెంగ్, ఫోర్ వీలర్స్ రైడ్స్, గుర్రాలు, ఒంటెలు ప్రదర్శన, జెయింట్ వీల్, డ్రాగన్ ట్రైన్, రంగులరాట్నం, కొలంబస్, బ్రేక్ డ్యాన్స్, రైడ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు అత్యంత ఆహ్లాదం, సరదాగా, సంతోషంతో గడిపే వాతావరణం కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులతో పాటు మెరైన్ పోలీసులు అందుబాటులో ఉంటారని చెప్పారు. బీచ్ ఫెస్టివల్ కు వచ్చే ప్రజలు అధైర్య పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ప్రాచుర్యం పొందిన ఆహార పదార్థాలు ప్రదర్శన, విక్రయాల కొరకు 100 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. సూర్యలంక బీచ్ ను విద్యుత్ వెలుగులతో నింపాలన్నారు. పర్యాటకుల కొరకు 200 డ్రెస్ చేంజింగ్ రూమ్స్, 350 మరుగుదొడ్లు, బాతింగ్ షవర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించిన నేపథ్యంలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మూడు రోజుల వేడుకలకు లక్షలాదిమంది ప్రజలు వస్తున్నందున పారిశుద్ధ్య కార్యక్రమాలు భారీగా చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసేలా అవగాహన కల్పించాలన్నారు. బీచ్ వాలీబాల్, కబాడీ, కో కో, బాక్సింగ్ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. జాతీయస్థాయి క్రీడాకారులు హాజరవుతారని, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కాల్ సెంటర్, పోలీస్ పెట్రోలింగ్ ఉండేలా చూడాలన్నారు. బీచ్ ఫెస్టివల్ ను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ చెప్పారు. వేడుకల నోడల్ ఆఫీసర్ గా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి వ్యవహరిస్తారన్నారు. వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు, విధుల కేటాయింపులను వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకేలా సూర్యలంక సముద్రతీర సంబరాలు

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల - నవభూమి :** ప్రకృతి మణిహారం సూర్యలంక సముద్ర తీరం సాగరసంబరాలకు ముస్తాబయింది. ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అద్వితీయంగా ఆతిథ్యం ఇచ్చేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు. ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యే ఈ సంబరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సుందరమైన సముద్ర తీరం పులకించేలా, అశేష పర్యాటక జనం పరవశించేలా ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 97 కోట్ల రూపాయలు సూర్యలంక అభివృద్ధి కోసం కేటాయించటం హర్షణీయమని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు, భవిష్యత్తులో ఈ పర్యాటక కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తీసుకొచ్చే విధంగా జరిగే కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న సాగర సంబరాలు అంబరాన్ని తాకేలా అద్భుత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు.. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును స్వయంగా కలిసి సూర్యలంక తీరంలో చేపడుతున్న కార్యక్రమాల ఏర్పాట్లను వివరించినట్లు తెలిపారు. సూర్యలంక అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన అనేక అంశాలను ముఖ్యమంత్రి తో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చర్చించారు. ఈ సముద్ర తీరాన్ని అభివృద్ధి చేయటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని నరేంద్ర వర్మ అన్నారు. బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. బాపట్ల సూర్యలంక తీర అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎంతో ముందు చూపుతో ఉన్నారని నరేంద్ర వర్మ తెలిపారు. భవిష్యత్తులో బాపట్ల సూర్యలంక సముద్రతీరం పర్యాటక రంగాన కీలక భూమిక పోషించే అరుదైన అవకాశాలు అందిపుచ్చుకోబోతుందని నరేంద్ర వర్మ తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం బాపట్ల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి, రాబోయే రోజుల్లో బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయవలసిన నిధుల గురించి ముఖ్యమంత్రి తో చర్చించారు అదేవిధంగా ఇటీవల సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత బస్సు పథకం అమలు చేసినందుకు బాపట్ల నియోజకవర్గ మహిళల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## కొప్పాకలో ఆర్‌సిఎం చర్చిలో 21వ వేళాంగిణీ మాత వార్షికోత్సవ వేడుకలు



**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి. :** దేవుని యందు భయభక్తులు కలిగి క్రమశిక్షణతో సేవ,దయ, శాంతి, కరుణ గుణం కలిగి మంచి మార్గంలో జీవనం కొనసాగించాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు నియోజకవర్గం లోనిపెదవేగి మండలం కొప్పాక గ్రామంలో ఆర్ సి ఎం చర్చిలో 21 వ వేళాంగిణి మాత వార్షికోత్సవ వేడుకల్లో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పాల్గొని గ్రామస్తుల కొరకు ప్రజల కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘం కోసం అన్ని రకాల ప్రజల కోసం ప్రత్యేక ఆరాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెదపాడులో అక్షరాస్యత దినోత్సవం



**దెందులూరు సెప్టెంబర్ 8 నవ భూమి :** పెదపాడు శాఖా గ్రంథాలయం నందు సోమవారం "అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని" పురస్కరించుకొని ముందుగా గ్రంథాలయాధికారి శ్రీ డి. జాన్ బాబు సరస్వతి దేవి చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగినది ఆయన మాట్లాడుతూ అక్షరాస్యతను పెంపొందించుటకు ప్రభుత్వం విద్యార్థిని, విద్యార్థులకు వ్యక్తులు ,సంఘాలకు వయోజన విద్య ద్వారా ఎంతో కృషి జరుగుచున్నది. కుటుంబంలోని తల్లి అక్షరా స్యురాలైతై కుటుంబం మొత్తం అక్షరాస్యులుగా ఉండుటకు అవకాశం ఉంది గనుక ప్రజలందరూ నిరక్షరాస్యతను వదిలి అక్షరాస్యత వైపునకు వెళ్లాలని అవగాహన కల్పించినారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనినారు పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు స్నాక్స్ పంచ్ పెట్టడం జరిగిందని తెలియజేశారు.


## హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ

### ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్




**బాపట్ల - నవభూమి :** ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ (హెచ్ఐవి/ఎయిడ్స్, డ్రగ్ డి అడిక్షన్) పై అవగాహన కొరకు రూపొందించిన హ్యాండ్ బుక్ (60 రోజుల పాటు ) హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ. జిల్లా లోని స్కూల్స్ , కళాశాల లో , గ్రామాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహ కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన హ్యాండ్, హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో లో జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొనారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. ఎస్. విజయమ్మ మాట్లాడుతూ జిల్లా లో రెండు నెలల పాటు (ఆగస్టు 12 తేదీన నుంచి అక్టోబర్ 12 వ తేదీ వరకు) ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ (హెచ్ఐవి/ఎయిడ్స్ , డ్రగ్ డి అడిక్షన్) కార్యక్రమం జరుగుతుందని , ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్ పై రూపొందించిన హ్యాండ్ బుక్ , హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ చేస్తున్నామని, ఈ ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ కి జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖలు సహకరించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎమ్. మెర్సియ, డి ర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా లె ప్ర సి ఎయిడ్స్ , టిబి అధికారి డాక్టర్ మహమ్మద్ సాదిక్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది హెల్ప్ టిఇ ప్రాజెక్టు డైరెక్టర్ సాగర్ పాల్గొన్నారు.

## పరీక్షకు అనుమతించలేదని ప్రొఫెసర్‌పై కత్తితో దాడి



**నూజివీడు-నవభూమి:** పరీక్షకు అనుమతించలేదని ఆగ్రహంతో ఊగిపోయిన ఓ ఎంటెక్ విద్యార్థి.. ప్రొఫెసర్‌పైనే కత్తితో దాడికి దిగి తీవ్రంగా గాయపరిచాడు. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం వడ్డిగూడెంకు చెందిన మద్ది వినయ్ పురుషోత్తమ్ నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఎంటెక్ చదువుతున్నాడు. అయితే, 74 శాతం హాజరు లేకపోవడంతో సోమవారం వినయ్‌ను పరీక్షలకు అనుమతించలేదు. ఆగ్రహానికి గురైన వినయ్.. కత్తితో ప్రొఫెసర్ గోపాలరాజుపై దాడికి పాల్పడ్డాడు. గాయపడిన గోపాలరాజును ఆస్పత్రికి తరలించారు. పోలీసులు... హత్యాయత్నం కేసు నమోదు చేసి వినయ్‌ను అరెస్టు చేశారు. కాగా, ప్రొఫెసర్ గోపాలరాజుపై ఎంటెక్ విద్యార్థి దాడికి పాల్పడటాన్ని మంత్రి లోకేశ్ సోమవారం తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ లేమి, హింసా ప్రవృత్తిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోని పేర్కొన్నారు.